www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 ఆగస్టు 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

అర్హులందరికీ పింఛన్లను అందజేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

అర్హులంకు పింఛన్లు ప్రభుత్వం అందించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయం ధర్నాచౌక్ వద్ద బోగస్ పింఛన్లు తొలగించాలి అర్హులైన వికలాంగులకు పింఛన్లు కొనసాగించాలి కోరుతూ వికలాంగులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేశ్వర రావు సంఘీభావం తెలిపారు. కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ప్రభుత్వం ఉన్న సంక్షేమ పథకాల్లో కోత విధించ డం దారుణమన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం

- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజల నుంచి అర్జీలను నిర్దేశ సమయంలో నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు కలెక్టర్ మహేష్ కుమార్, జెసి టి.నిషాం అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి సుమారుగా 190 అర్జీలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో మంచి ఫలితాలు సాధించ డంతో పాటు ప్రజా సమస్య లకు సంబంధించిన ఆర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించి గడువులోగా పరిష్కరించేందుకు బృంద స్ఫూర్తితో పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా నిబద్ధతతో అర్జీల పరిష్కా రానికి కషిచేయాలని సూచించారు. అర్జీల విష యంలో ఎట్టి పరిస్థితుల్లో నూ ఏ రూపం లోనూ నిర్ల క్ష్యం, కనిపించ కూడదని స్పష్టం చేశారు. రంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఫిర్యా దులు పరిష్కారానికి సంబం ధించి అధికారులు లాగిన్ లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అర్జీదార్ల సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. జెసి మాట్లా డుతూ మండల, డివిజన్ స్థాయిలో స్వీకరించ బడిన ఫిర్యాదుల పరిష్కారంలో సరైన జవాబుదారితనంతో ఉండాలన్నారు. పరిష్క రించిన అనంతరం సంబం ధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారు ధ్రువీకరిం చబడిన అనంతరం ఫిర్యాదులను ముగిం చాలని సూచించారు. అలా చేయడం వలన సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో జరిగే ఫిర్యాదులపై పూర్తి అవగాహన, వారు ఇచ్చిన ఎండార్స్మెంట్‌పై క్వాలిటీ తెలుస్తుందని అన్నారు. అర్జీలు పరిష్కారంలో నాణ్యత కనబరచాలన్నారు. అర్జీలు రీఓపెన్ లేకుండా శ్రద్ధ వహించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలస త్వం వహించిన సహించేది లేదని సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జెసితో పాటుగా డిఆర్ఓ కె.మాధవి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డిఎల్‌డిఒలు రాజేశ్వరరావు, త్రినాథరావు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

అంబాజీపేట: గంగలకుర్రు గుంట మామిడి తోటలో గల మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలంటూ స్థానిక వాసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి సోమవారం పిజిఆర్ఎస్‌లో అంబాజీపేట తహశీల్దార్ చినబాబు, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంట్ బస్తాల వినియోగంలో లేక గడ్డ కట్టాయని, వాటర్ పైప్‌లు, పలు టైల్స్ నిరుపయోగంగా ఉన్నాయని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అసంపూర్తిగా ఉన్న బాత్ రూం లు, ప్రహరీ పూర్తి చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని ఫిర్యాదులు కోరారు.

పింఛన్ల పేరుతో బూటకపు హామీలు

- మాజీ ఎంఎల్‌సి ఐవి
- సమస్యల పరిష్కారానికై పింఛనర్ల ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి ఐవి

అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు పింఛన్ల పేరుతో బూటకపు హామీలు ఇచ్చి, పింఛన్లను ఒక సాధనంగా వాడుకుంటున్నాయని మాజీ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు(ఐవి) అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత పింఛను దారుల సమస్యలు మాత్రం గాలికి వదిలేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆల్ ఇండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎస్ పింఛనర్ల సంఘాల సంయుక్త కమిటీ పిలుపు మేరకు అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నల్ల వంతెన వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇపిఎస్-95 పెన్షనర్లు ధర్నాల్లో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీ య పార్టీల నాయకులు అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజలను ఉద్యోగస్తుల ను, కార్మికులను అమలు కాని హామీలు ఇస్తూ మోసగిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి పింఛనర్ల జిల్లా అధ్యక్షులు కడలి సత్యనారాయణ, కార్యదర్శి గుబ్బల గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇపిఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేల డిఎతో కలిపి చెల్లించాలని అన్నారు. ఇపిఎస్-95 పెన్షనర్లు అందరికీ హైయ్యర్ పెన్షన్ కోసం హైయ్యర్ ఆప్షన్ అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఇపిఎఫ్ఒ తిరస్కరించిన 14.5 లక్షల హైయ్యర్ పెన్షన్ దరఖాస్తులను పునః పరిశీలన చేసి అర్హత గల పెన్షనర్లకు తిరిగి తమ డిపాజిట్లు ఇపిఎఫ్ఒకి జమ చేసుకొనుటకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇపిఎస్-95 పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పెన్షనర్లకు ఎనిదోవ పిఆర్‌సి కమిషనర్‌ని నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఎన్‌పిఎస్, యుపిఎస్, సిపిఎస్‌లను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4 పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సి కమిషనర్‌ని నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అన్ని రకాల వ్యాధులకు, అన్ని రకాల కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఇహెచ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి చెల్లించాలని అన్నారు. కమ్యూటేషన్ రికవరీ కాలపరిమితిని 118 నెలలకు తగ్గించి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు గౌర అధ్యక్షులు డి.శ్రీరామమూర్తి, అధ్యక్షులు కదలి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుబ్బల గోపాలకృష్ణ, కోశాధికారి పి.భాస్కరరావు కార్యదర్శులు ఎం.వెంకటేశ్వ రరావు, పంతాని రామకృష్ణ, వి.జానకీరావు నాయకత్వం వహించారు. ధర్నాలో కె.రెడ్డి వీరాస్వామి, జనిపల్లి సత్యనారాయణ, డి.శ్రీనివాస్, రాజోలు శాఖ నుంచి సిహెచ్ దుర్గాప్రసాద్, పి.గన్నవరం శాఖ నుంచి టి.పేరాజు, బాలయ్య, మాకా సత్యం, కొత్తపేట శాఖ నుంచి కె.వీరమణ, నాగేంద్రరాజు, పి.కొండలరావు, మట్టపర్తి రాంబాబు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ తదితరుల మద్దతు తెలిపారు. వివిధ శాఖల రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాల్గొన్న సిపిఎం, సిఐటియు తదితర నాయకులు

పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి

ప్రజాశక్తి - రామచంద్రపురం

చిన్న పరిశ్రమల ఏర్పాటు చేయటం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం లో చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. సోమవారం స్థానిక మహాలక్ష్మి నగర్లో రూ. కోటితో దీనిని నిర్మించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురాన్ని వర్తక, వాణిజ్య రంగాలతోపాటు అన్ని విభాగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు కోటి రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించి చాంబర్ ఆఫ్ కామర్స్‌కు అందించిన దాత, కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డిని మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నామన్నారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతారెడ్డి, కంచుమర్తి బాబురావులు మాట్లాడుతూ. యూనియన్ల, కార్మికుల సమస్యలు పరిష్కారానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మంత్రి సుభాష్, వాసం శెట్టి సత్యం, మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పోలిశెట్టి చంద్రశేఖర్, గాదంశెట్టి శ్రీదేవిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాతారెడ్డి, ఉపాధ్యక్షులు కంచు మర్తి బాబురావు, కార్యదర్శులు పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, గౌరవ అధ్యక్షులు మూర్తి, పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

శ్రీనివాస్ చౌదరిని సత్కరిస్తున్న రైతులు

శ్రీనివాస్ చౌదరికి అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పంట కాలువలను అభివృద్ధి చేసిన గారపాటి శ్రీనివాస్ చౌదరిని రైతులు అభినందించి తెలిపారు. ఆలమూరు, జొన్నాడ, పెనికేరు, కలవచర్ల గ్రామాల్లో ఉన్న వందలాది ఎకరాలకు సాగునీరును అందించే కోడు (మురికి) కాలువను రైతుల సహకారంతో శుభ్రపరిచినందుకు ఆయనను పెనికేరులో సోమవారం రైతులు సత్కరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి

ప్రజాశక్తి - అమలాపురం

కలెక్టర్ కార్యాలయం వద్ద బిసిలకు రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిఎస్‌సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే, జిల్లా ఇంచార్జ్ వాకపల్లి భీమారావు ఉపాధ్యక్షులు జిత్తుక సత్యనారాయణ, కార్యదర్శి కోణాల ప్రకాష్, కోశాధికారి కాంద్రేకుల గంగరాజు, అమలాపురం నియోజ కవర్గం ఇంచార్జ్ పాలమూరి మోహన్‌బాబు అధ్యక్షులు పెండెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఇటీవల వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో మండలానికి చెందిన పలు వురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపి కయ్యారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిని సోమ వారం సాయంత్రం చల్లపల్లి పంచా యతీ జగ్గరాజుపేటలో దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఆనందరావు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ ఇసుకపట్ల జయమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన జనిపల్లి శాంతిశ్రీ, అంబటి భాగ్యలక్ష్మి, పాము గౌతమ్ కృష్ణ, యాళ్ళ రత్నం, మాగాపు శ్రీనివాసరావు, గెడ్డం చిట్టిబాబు లను ఎంఎల్ఎ ఆనందరావు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన వారంతా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కన్వీనర్ డి.బి.లోక్, జంగా బాబూరావు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, నాయకులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, పోలిశెట్టి శివాజీ, బూసి బుజ్జిదొర, కుసుమే వెంకన్న, దంగేటి బాబులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారిని సత్కరిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

క్యాన్సర్ స్క్రీనింగ్‌పై వైద్యసిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జిల్లాస్థాయిలో వైద్యసిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ప్రవీణ్ సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఎన్‌సిడిసిడి 3.0లో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ప్రస్తుతం పెరుగుట వలన ప్రభుత్వం వారు ఎన్‌సిడి 4.0 కార్యక్రమాన్ని అమలు చేస్తూ అందులో భాగంగా జిల్లాలో అమలాపురంలోనూ, రామచంద్రపురంలోనూ జిల్లా స్థాయిలో గల వివిధ పిహెచ్‌సిలు, అర్బన్ పిహెచ్‌సిల నుంచి ఎఎన్‌ఎంలకు, సిహెచ్‌ఒలకు శిక్షణ కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో శిక్షణ నిర్వహిస్తారని అన్నారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 9 వరకు అయిదు బ్యాచ్‌లుగా రామచంద్రపురం లో 201 మంది సిబ్బందికి శిక్షణ ఇస్తారని అన్నారు. అనంతరం పట్టణ, గ్రామ స్థాయిలో 18 సంవత్సరాలు పైబడిన పురుషులలో నోటి క్యాన్సర్, మహిళలలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారి వివరాలు సేకరించి వాటిని వైద్యాధికారులకు వివరిస్తారని అన్నారు. వైద్య అధికారులు వాటిని చికిత్స అందిస్తారని, తద్వారా క్యాన్సర్‌ను త్వరగా గుర్తించి చికిత్స చేయడం వల్ల మరణాల రేటును తగ్గించవచ్చునని తెలిపారు. ఏరియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ లక్ష్మి గైనిక్ విభాగం, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సర్జరీ విభాగం హాజరయ్యారు. మండపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ రత్నకుమారి, ముమ్మి డివరం ఆఫీస్ నుంచి డాక్టర్ ఇందిర శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమలేషు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మేఘన పాల్గొన్నారు.

శిక్షణను ప్రారంభిస్తున్న డాక్టర్ ఎస్.ప్రవీణ్

నిరసన తెలుపుతున్న శెట్టిబలిజ నాయకులు

గౌడ పేరు తొలగించాలని శెట్టిబలిజల డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వం జారీ చేస్తున్న కుల ధ్రువీకరణ పత్రంలో శెట్టిబలిజకు బదులు గౌడ శెట్టిబలిజ అని రావడాన్ని నిరసిస్తూ సోమవారం అమలాపురం వాసవ్య గార్డెన్‌లో శెట్టిబలిజ నాయకులు సమావేశం అయ్యారు. ముందుగా గౌడ పేరు తొలగించాలని ఈ సమావేశంలో శెట్టిబలిజ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మున్సిపల్ కౌన్సిలర్లు సంసాని బుల్లి నాని, గోవ్వల రాజేష్, వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, పట్టపర్తి నాగేంద్ర, చిట్టూరి పెదబాబు, రెడ్డి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న పిల్లి సూర్యప్రకాష్

ఘనంగా సూర్యప్రకాష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి, ఆ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానుల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు వేడుక సందర్భంగా ఆయన కార్యా లయం, అభిమానులతో నిండిపోయింది. ఉదయం నుంచి వైసిపి అభిమానులు, కార్యకర్తలు నాయకులు సూర్య ప్రకాష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని ఈ సందర్భంగా సూర్య ప్రకాష్‌తో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, వెంక టాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, ఎంపిటిసి సభ్యులు వేలంపాలం తుమ్మూరీ సుబ్బలక్ష్మి, అంబటి నెహ్రూ, పలు విభాగాల నాయకులు, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొని సూర్యప్రకాష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

పురస్కార గ్రహీత గోపాలకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - ముమ్మిడివరం



డిటి గోపాలకృష్ణను సన్మానిస్తున్న డీలర్లు

విధి నిర్వహణలో సేవలకుగాను ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డిప్యూటీ తహశీల్దార్ బి. గోపా లకృష్ణను డీలర్స్ అసోసి యేషన్ సోమవారం ఘనంగా సత్కరించింది. ఇటీవల జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయానికి చెందిన డిప్యూటీ తహశీల్దార్ గోపాలకృష్ణ సేవా పురస్కారం అందుకున్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మండల డీలర్స్ అసోసియేషన్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు, విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం పరిధి కొర్లపాటి వారిపాలెంలో నాబార్డు నిధులు రూ. 1.10కోట్ల వ్యయంతో నిర్మించి సిసి రోడ్డు, సిసి డ్రెయినేజీ నిర్మాణపనులకు సోమవారం ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంఎల్ఎను సత్క రించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, సుబ్బారావు, రాష్ట్ర బిసి డైరెక్టర్ బొంతు పెదబాబు, ఎఎంసి చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొర్లపాటి డిల్లీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్‌పర్సన్ అరిగెల సూరిబాబు, ఉప సర్పంచ్ పేరయ్య నాయుడు, సుంకర బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రజనికి పలువురి అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మాతా రమాభాయి మహిళా సంఘం అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. సోమవారం ఉప్పలగుప్తంలో ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ ఆధ్వర్యంలో రజనీని ఘనంగా సత్కరించారు. కమిటీలో తొలిసారి మహిళా సభ్యురాలుగా రజనిని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ నియమించడం అభినందనీయమన్నారు. సత్కరించిన వారిలో తాళ్ల రవి, ముత్తా బత్తుల వెంకటరమణ, మాతా రమాభాయి మహిళా సంఘం సభ్యులు జనిపల్లి సీత, తాళ్ల పద్మ, దోనిపాటి మరియమ్మ, వరలక్ష్మి ఉన్నారు.

రజనిని సత్కరిస్తున్న ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మీనరసాయమ్మ తదితరులు

అయినాపురంలో ఎగ్ కార్ట్ బండిని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

చిరు వ్యాపారులకు చేయూత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

చిరు వ్యాపారులకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించి, ప్రోత్సాహించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. అయినాపురం గ్రామానికి చెందిన దొమ్మేటి రామలక్ష్మికి నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ పథకంలో ఎగ్ కార్ట్ (నూడిల్స్) బండి మంజూరైంది. దీనిని సోమవారం పంచాయతీ కార్యాల యం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు చేతులు మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఎంఎల్ఎ సుబ్బరాజు మాట్లా డుతూ డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళా చిరు వ్యాపారులకు పూర్తి సబ్సిడీ తో కూడిన రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధితో పాటు వారి ఆనందమయ జీవనానికి బాటలు వేస్తామన్నారు. కార్యక్రమంలో గోలకోటి దొరబాబు, గుత్తుల సాయి, అర్థాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, బొంతు నాగరాజు, సబ్బతి డేవిడ్‌రాజ్, బొక్కా ధర్మారావు, సానబోయిన శ్రీనివాస్, పచ్చమట్ల కృష్ణంరాజు, వెలుగు ఎపిఎం రమణి, డ్వాక్రా యానిమేటర్స్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు అర్హత కలిగిన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిఇఒడాక్టర్ ఎస్.సలీమ్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, జడ్‌పి, మండల పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్, ప్రభుత్వ అధీనంలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తూ పదేళ్ల అనుభవం కలిగిన అన్ని కేటగిరిల ఉపాధ్యాయులు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులను, తనిఖీ అధికారుల ద్వారా ఈనెల 29లోపు డిఇఒ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

తొండవరం -వాకలగరువు ఏటిగట్టు దుస్థితి

ఏటిగట్టు ఇలా.. ప్రయాణం ఎలా?

ప్రజాశక్తి - అంబాజీపేట

వైనతేయ ఏటిగట్టు పలుచోట్ల ఆక్రమణలకు గుర్వైంది. వర్షాలవల్ల మట్టి కొట్టుకుపోయి గట్టు బలహీనమైంది. పలు చోట్ల ఏర్పడిన గోతుల వల్ల కరకట్టకు ముంపు పొంచి ఉంది. కరకట్టపై అధిక లోడుతో ఇసుక, కొబ్బరి కాయల ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ఉపరితలమంతా దుర్భరంగా మారి వాహనదారుల వెళ్లలేని పరిస్థితి. వైనతేయ ఎడమ కరకట్ట పి.గన్నవరం నుంచి బోడసకుర్రు మీదుగా బెండ మూర్లంక వరకూ కరకట్ట విస్తరించి ఉంది. ఈ కరకట్టపై పి.గన్నవరం నుంచి కె.ముంజవరం వరకూ బిటి రోడ్డు వేశారు. కె.ముంజవరం నుంచి వయా తొండ వరం, వాకలగరువు మీదుగా 216వ జాతీయ రహదారికి బోడస కుర్రు వరకు విడిచి పెట్టేశారు. వర్షాకాల సమయంలో దారంతా బురదమయంగా మారి రైతులు, ప్రజలు అవస్థ పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందిం చి కరకట్ట రోడ్డును పటిష్టంగా నిర్మించి, తుప్పలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - తుని

పట్టణంలోని బాలేపల్లి సత్యవతి ఇంటిలో ఈనెల 20వ తేదీన జరిగిన చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి డి.శ్రీహరిరాజు వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన సతీష్ అలియాస్ అవంతిక రెడ్డి మూడేళ్ల క్రితం తుని వచ్చి స్థానిక హిజ్రాలతో కలిసి జీవిస్తున్నాడు. సతీష్‌కి ఆడ లక్షణాలు కలిగి ఉండడంతో రాత్రి వేళల్లో మహిళ వేషధారణలో జాతీయ రహదారిపై ఉంటూ పలువురిని ఆకర్షిస్తూ డబ్బులు సంపాదించేవాడు. అవంతిక రెడ్డికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రశాంత్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. దీంతో వీరిద్దరూ పట్టణంలోని ఒక ఇంట్లో కలిసి ఉండేవారు. అవంతిక రెడ్డి తనను పెళ్లి చేసుకోమని ప్రశాంత్‌ను కోరింది. ఆపరేషన్ చేయించుకుని పూర్తిగా హిజ్రాగా మారితేనే తాను పెళ్లి చేసుకుంటానని ప్రశాంత్ చెప్పాడు. ఆపరేషన్‌కు రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని అంచనాకు వచ్చారు. ఆ 5 లక్షలను దొంగతనం ద్వారా సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 20వ తేదీన వారు ఉంటున్న ఇంటి పక్కన ఉంటున్న బాలేపల్లి సత్యవతిపై కళ్ళల్లో కారం కొట్టి దాడి చేసి బంగారు గాజులు, బంగారు గొలుసును దోచుకుపోయారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి ఈ నెల 24న తునిలో అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి బంగారు గాజులు, గొలుసు, రెండు సెల్‌ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన సిఐలు గీతా రామకృష్ణ, జి.చెన్నకేశవరావు, ఎస్ఐలు విజయ్‌బాబు, పాపారావు, సిబ్బంది యాదవ్, నాయుడు, శివయ్యలను డిఎస్‌పి అభినందించారు.

ఎరువుల షాప్‌పై 6ఎ కేసు నమోదు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెంలో ఉన్న సత్యసాయి ఎరువుల దుకాణంపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో యూరియా విక్రయాల్లో లోపాలను గుర్తించి షాపు యజమానులపై 6ఎ కేసు నమోదు చేసినట్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.దుర్గాలక్ష్మి తెలిపారు. తమ తనిఖీల్లో యూరియా స్టాకు 23 బస్తాలు ఉండగా 20 బస్తాలను ఈ పోస్‌లో అమ్మినట్లు రికార్డుల్లో నమోదు చేశారని అన్నారు. మిగిలిన మూడు బ్యాగులు నిల్వలో తేడా ఉన్నందున దుకాణం యజమానిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుని మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కరప

తమిళనాడు రాష్ట్రానికి చెందిన యువకుని మృతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తుతుక్కుడి జిల్లా అయ్యనరుతు మండలం గ్రామానికి చెందిన వెలువెత్తు మురుమత్తు(30), ముత్తు, అల్విన్, ముత్తయ్య పెరుమాళ్ కలిసి బొలెరో వ్యాన్లో తాటి బెల్లం అమ్మేందుకు వచ్చారు. ఈ నెల 24న పెనుగుదురు గ్రామం పరిసర ప్రాంతల్లో బెల్లంను విక్రయించారు. రాత్రి 8.00 గంటల సమయంలో బ్రాందీ కొనుక్కొని తాగి భోంచేసి పెనుగుదురులో నిద్రించారు. ఉదయం 5.00 గంటలకు పెరుమాళ్ళ ముత్తయ్య టీ పట్టుకుని వచ్చి వెలుముత్తు మురుమత్తును లేపాడు. ఎంతకీ లేవకపోవడంతో అతనిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పెరుమాళ్లు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల మద్యం షాపు వెనకాల పేకాట శిబిరంపై పోలీస్ సిబ్బందితో దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జి.నరేష్ సోమవారం తెలిపారు. వివరాలు ఇవి.. చొప్పెల్ల మద్యం షాపు వెనకాల పేకాట శిబిరంపై ముందస్తు సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,650 స్వాధీనం చేసుకుని నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే వారిపైనా ఏపీ గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వ్యక్తిపై మోసం కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో ఒక వ్యక్తిపై వచ్చిన ఫిర్యాదు మేరకు మోసం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు. చినకొండేపూడికి చెందిన నంద్యాల త్రిమూర్తులురాజు పాల దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణంలో ఆయన స్నేహితుడు సలాది సత్యనారాయణ సాయం చేస్తున్నట్టు నమ్మించి త్రిమూర్తులు రాజు లేని సమయంలో సత్యనారాయణ గల్లాపెట్టెలోని డబ్బులను చాకచక్యంగా దొంగిలిస్తున్నట్టు ఫిర్యాదు చేశారని, దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ద్రాక్షారామం మెయిన్‌రోడ్డులో ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్షం నాయకులు

'రామచంద్రపురం' విలీనం కోసం అఖిలపక్షం ధర్నా

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి అంటూ ద్రాక్షారామం లో సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణ ప్రజలు, వర్తక వాణిజ్య సంఘులు, విద్యార్థులు, ఆటో యూనియన్ సంఘాలూ, విప్లవ సంఘాలు, మైనార్టీ సంఘాలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. జెఎసి కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి.సిద్ధూ, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఉద్యోగస్తుల (జెఎసి) కన్వీనర్ ఎం.వేంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు శారద, తదితరులు మాట్లాడుతూ అమలాపురం జిల్లా కేంద్రం రామచంద్రపురం నుంచి 60 కి.మీ. దూరంలో ఉండడం వల్ల ప్రజల కు అవస్థగా మారిందన్నారు కాకినాడ జిల్లా కేంద్రం రామచంద్రపురానికి కేవలం 25 కిమీ. దూరంలో ఉందన్నారు. విశ్వవిద్యాలయం, ఆధునిక వైద్య సదు పాయాలు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు, అన్ని పరిపాలన వనరులు సమీపంలో ఉన్నాయనీ. ప్రజల జీవన అవసరాలు కాకినాడతోనే ముడిపడి ఉన్నాయన్నారు. రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో చేర్చే నిర్ణయం తీసుకోకపోతే అఖిలపక్ష జెఎసి నాయకత్వంలో రహదారులు దిగ్బంధం, కార్యాలయాలను ముట్టడించడం, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ధర్నాలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయ కులు వెంటపల్లి భీమాశంకరం, వానపల్లి నాగరాజు, ద్రాక్షారామ జనసేన నాయకులు ఫజల్, అమలాపురం పార్లమెంట్ బిసి నాయకులు కడలి రాంపండు, పిడిఎస్‌యు నాయకులు కరుపోతు నవీన్, ఎఐకెఎంఎస్ నాయకులు రాజా రెడ్డి, సూర్య చంద్ర ఆటో యూనియన్, చంద్రిక ఆటో యూని యన్, ద్రాక్షారామం పట్టణ ఆటో యూనియన్, గూడ్స్ ఆటో యూనియన్, నేతాజీ రిక్షా యూనియన్, వివిధ విద్యా సంస్థలు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలు, పట్టణం విలీనంపై వినతి

ప్రజాశక్తి - అమలాపురం

పరిపాలన సౌలభ్యం కొరకు రామచంద్రపురం, కె.గంగవరం మండలాల్లో గల గ్రామాలు రామచంద్రపురం పట్టణాన్ని అమలాపురం నియోజకవర్గం నుంచి రామచంద్రపురం నియోజక వర్గంలోనికి మార్పు చేయాలని వివిధ గ్రామాల పిఎసిఎస్ అధ్యక్షులు అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ద్రాక్షారామం పిఎసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్ ఆధ్వర్యంలో అమలాపురం కలెక్టరేట్‌లో జెసి టి.నిషాంతి , రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారిని అఖిల సహకార సంఘాల తీర్మానాలతో పాటు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో ద్రాక్షారామ పి ఎ సి ఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, వేలంపాలెం అధ్యక్షులు ఉండూరు పిఎసిఎస్ అధ్యక్షులు మేడిశెట్టి రాధాకృష్ణ, వేగయమ్మపేట అధ్యక్షులు మేకా జానకిరామయ్య, అముజూరు సొసైటీ అధ్యక్షులు పెంకే గోవిందరాజు, గంగవరం పిఎసిఎస్ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ, ఉడిమూడి సొసైటీ అధ్యక్షులు గాలి వెంకటేష్ మకరజ్యోతి, బ్రహ్మపురి అధ్యక్షులు గెద్దం పల్లపురావు, కుడుపూరు పిఎసి ఎస్ అధ్యక్షులు పత్తి సూర్యనారాయణ, చోడవరం పిఎసిఎస్ అధ్యక్షులు నూనెలక్ష్మయ్య, వెల్ల పిఎసిఎస్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి కోదండరాముడు, సంఘాల కార్యనిర్వాహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాకలగరువులో బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులకు సన్మానిస్తున్న సర్పంచ్, నాయకులు

సచివాలయ ఉద్యోగుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అంబాజీపేట

సచివాలయంలోని వివిధ శాఖల్లో విధులు నిర్వర్తించిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని సర్పంచ్ మద్దింశెట్టి నాగ సత్య చంద్ర సుబ్బారావు ప్రశంసించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వేర్వేరు గ్రామ సచివాలయాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులను వాకలగరువు గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం సన్మానించారు. బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులకు పంచాయతీ కార్యదర్శి కె.వెంకట తనూష అధ్యక్షతన జరిగిన సభలో దుశ్శాలువాలు కప్పి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలందించిన సచివాలయ ఉద్యోగులకు ప్రజలలో మంచి గుర్తింపు లభించిందన్నారు. సర్పంచ్ తమకు సహకారాన్ని అందించారని, ఇప్పుడు బదిలీపై వెళ్లడం బాధగా ఉందని ఉద్యోగులు అన్నారు. ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి కాశీ విశ్వనాథ్, పలువురు గ్రామ నాయకులు మాట్లాడుతూ కోవిడ్, వరదలు తదితర విపత్తు సమయాల్లో ఉద్యోగులు ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా జ్యోతి నరసింహం, పాలకవర్గ సభ్యులు, సొసైటీ డైరెక్టర్ ఉందుర్తి సత్యనారాయణ, గ్రామ నాయకులు పేరాబత్తుల రాము, చప్పిడి రాజు,వాకపల్లి శ్రీనివాసరావు, కాప నాగ భూషణం, ఏడిద నాగబాబు, నిమ్మకాయల నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పెద్దాపురం

రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ నిమ్మ కాయల చినరాజప్ప అన్నారు. సోమవారం మండలంలోని కట్టమూరు గ్రామంలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు ఉద్యాన వన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ లను వివరించారు. ఈ సదస్సులో డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య యాదవ్ ఉద్యమ స్ఫూర్తి ఆదర్శనీయం

ప్రజాశక్తి - అమలాపురం

గుంటూరు జిల్లా తక్కెళ్ళ పాడు లో ఎన్‌టిఆర్ రూపంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని తొలగించిన యాదవ నాయకులు బోడే రామచంద్రయ్య యాదవ్ ఉద్యమ స్ఫూర్తి యాదవ సమాజానికి ఆదర్శనీయమని కోరశిఖ సుబ్రహ్మణ్యం యాదవ్ కొనియాడారు. సోమవారం అమలాపురం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు కైల శోభనబాబు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో మట్ట రాంబాబు యాదవ్, కానుబోయిన దుర్గాప్రసాద్, సూరిబోయిన సుబ్రహ్మణ్యం, మేకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

అమ్మ ఫుడ్స్, ప్రొడక్ట్స్ డెయిరీ ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సంగం డెయిరి వారి అమ్మఫుడ్స్ అండ్ ప్రొడక్ట్స్ డెయిరిని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు సోమవారం ప్రారంభించారు. ప్రొప్రైటర్ ఎస్.ఎస్ మూర్తికి ఎంఎల్ఎ శుభాకాంక్షలు తెలియజేశారు వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్, చవల జగన్నాథం, సదే శ్రీనివాస్, చిక్కం శివాజీ, యెలిశెట్టి ప్రభాకర్, వైవి.కృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-గోకవరం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ ఎం.గోవింద్ ఆధ్వర్యంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఎంపిటిసిలు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాల్లో ఉండకుండా వెళ్ళిపోతున్నారని తెలిపారు. వైద్య సిబ్బంది 24 గంటలూ పని చేసే ప్రాంతంలో ఉండేవిధంగా వైద్య సిబ్బందిని ఆదేశిస్తామని ఎంపిడిఒ గోవింద్ తెలిపారు. మండలంలో రూ.కోటీ 70 లక్షల వ్యయంతో ఆర్ అండ్ బి పనులు జరుగుతున్నాయని ఎఇ వీరన్న తెలిపారు. మండలంలో పండ్ల తోటలు పెంపకం నిమిత్తం ఐదెకరాల్లోపు ఉన్న రైతులకు 100 సబ్సిడీపై పండ్ల తోట పెంపకానికి మొక్కలు కావలసిన నిధులు అందజేస్తామని ఎపిఒ అప్పలరాజు తెలిపారు. 590 ఇళ్లు మంజూరు అయ్యాయని, వాటిలో 201 ఇల్లు నిర్మాణం పూర్తయ్యాయని హౌసింగ్ ఎఇ సాయిబాబా తెలిపారు. సమావేశంలో తహశీల్దారు రామకృష్ణ, వైస్ ఎంపిపిలు మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, సుంకర వీరబాబు, వైద్యులు రామలక్ష్మి, నికిత, ఎంఇఒ చిన్న రాజు దొర పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు బూటకం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలు బూటకమని, ఉచిత బస్సు పథకం తప్ప మిగతా పథకాలన్నీ జగనన్న ప్రభుత్వంలో అమలు చేసిన వాటికి పేర్లు మార్చి పాలన సాగిస్తున్నారని వైసిపి కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు అన్నారు. తాడిపూడిలో సోమవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు చేసిన మోసాలు వాలంటీర్ల వ్యవస్థ రద్దు, పెన్షన్ల తొలగింపుకు శ్రీకారం చుట్టడం, ఆర్‌బికె కేంద్రాలు మూసివేత వంటి కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

ఎంపిడిఒ గోవింద్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-గోకవరం

ఉత్తమ పురస్కారం అందుకున్న ఎంపిడిఒ ఎం.గోవింద్‌ను ఎంపిపి సుంకర శ్రీవల్లి, ఎంపిటిసిలు సోమవంఆరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీవల్లి మాట్లాడుతూ ఎంపిడిఒ గోవింద్ ఉత్తమ సేవలందించినందుకు రెండోసారి అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకుడు సుంకర వీరబాబు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

12 నుంచి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలు సెప్టెంబర్ 12, 13, 14 తేదీలలో మండపేట వేదికగా జరగనున్నాయి. మండపేట శ్రీ వేగుళ్ళ సూర్యారావు క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు మండలంలోని గుమ్మిలేరుకు చెందిన జిల్లా టెన్నికాయిట్ సంఘం అధ్యక్షుడు ముత్యాల బాలమురళీకృష్ణ సోమవారం విలేకరులకు తెలియజేశారు. టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఆవిష్కరిస్తున్న పిటిఎం సభ్యులు

లలితా కళా వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండల కేంద్రంలో తెలుగు వెలుగులు పేరుతో ఈ నెల 29 నుంచి లలిత కళ వేడుకలు నిర్వహిస్తామని తెలుగు తెరచాప ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ఎస్.మూర్తి సోమవారం తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఈ నెల 29 తేదీ నుంచి 31వరకు గిడుగు నుంచి ఆరుద్ర వరకు అనే అంశంగా జరుగుతాయన్నారు. ఈ మేరకు పుల్లెపు తాతయ్య మెమోరియల్ సభ్యులతో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ అంబటి వెంకట నారాయణ, ప్రత్తి సత్తిబాబు, ఆర్.బాబురావు, డాక్టర్ సిహెచ్.రవి మాధవ్ పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ పరిచయ వేదిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వాలు తిమ్మాపురం రహదారిలోని డి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభ మయ్యే ఈ కార్యక్రమం లో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొంటా రని అన్నారు.

చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను వినియోగించాలి

ప్రజాశక్తి - అమలాపురం

పర్యావరణానికి ముప్పు హాని కలిగించ కుండా గణపతి ఉత్సవాలను జరుపు కోవడానికి మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం మంచి పద్ధతని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు మట్టి ప్రతిమలను ఉపయోగించాలంటూ రూపొందించిన వినాయక చవితి ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణ హితానికి ఉపయు క్తంగా ఉంటుందన్నారు. మన పర్యావరణాన్ని, మన సంప్రదాయాలను రెండిం టినీ కాపాడుకున్న వారమవుతామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.శ్రీప్రణీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

ముమ్మిడివరం: వినాయక చవితి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో నియమ నిబంధనలను కచ్చితంగా పాటించి నిర్వహించుకోవాలని ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్‌కుమార్ సూచించారు. నగర పంచాయతి పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న వినాయక ఉత్సవ కమిటీల సభ్యులకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చవితిని పురస్కరించుకుని ప్రభుత్వం సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. నిమజ్ఞం జరిగే ప్రదేశాల్లో పోలీసు సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.జ్వాలా సాగర్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్నానఘట్టం వద్ద కానరాని రక్షణ చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ ఆలయం వద్ద స్నానఘట్టం

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానానికి నిత్యము వందలాది మంది యాత్రికులు దర్శనానికి విచ్చేస్తారు. గోదావరి వరద ఉధృతితో స్నానఘట్టం వద్ద రక్షణ చర్యలు లేకపో వడంతో ఏ సమయములో ఏ ముప్పు సంభవిస్తుందోనని యాత్రికులు ఆందోళన చెందుతున్నారు. స్నానఘట్టం వద్ద లోతు ఎక్కువగా ఉండుటచే గతంలో రక్షణగా ఫెన్సింగ్ ఉండేది ఇటీవల వాడపల్లిలో ఒక యాత్రికుడు స్నానమాచరిస్తూ గల్లంతయిన ఘటనతో స్నానమాచరించే యాత్రి కులు ఏ సమయంలో ఏ ముప్పు సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. వరద ఉధృతి సమయ ములో రక్షణ చర్యలు కానరావడం లేదని స్థానికులు వాపోతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడ ంతో దేవస్థానం వైఫల్యం చెందారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇ ప్పటికైనా దేవస్థానం దృష్టి సారించి స్నానఘట్టం వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని యాత్రికులు ఈ సందర్భంగా విన్నవిస్తున్నారు.

NAME CHANGE

I,**CHEBROLU SWARUPA RANI**(Old Name), W/o(Late)**Venkata Chakradhara Rao**, residing at D. No. 25-6-19, Ganjam Vari Street, Temple Street, Kakinada, Kakinada District, Andhra Pradesh – 533001, hereby declare that I have changed my name from **CHEBROLU SWARUPARANI** to **CHEBROLU SWAROOPA RANI**.Hence forth, I shall be known as **CHEBROLU SWAROOPA RANI** for all purposes.

పత్రికా ప్రకటన

కీ॥శే॥ జనిపల్లి ఎస్తేరమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రు,D.No.4-12, కాపురస్తులు **జనిపల్లి ఎస్తేరమ్మ,W/o.డేవిడ్,(లేటు)** గారి కుమార్తె మెండి విజయ కుమారి ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా **తల్లి జనిపల్లి ఎస్తేరమ్మ గారు** భీమనపల్లి పంచాయతీ పాతాళదిబ్బ గ్రామంలో మా ఇంటి వద్ద **12-7-2022 సం॥రంలో** మరణించారు. వీరి మరణం భీమనపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల **పది రోజులలో** తెలియజేయగలరు.

మెండి విజయ కుమారి
W/o.చంద్రరావు, D.No:10-200/1
పాతాళ దిబ్బ గ్రామం
భీమనపల్లి పంచాయతీ, ఉప్పలగుప్తం మండలం
సెల్ నెం.8179300812.

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.No.107/2021 in E.P.No.14/2019 in O.S.No.56/2014

Between:-
పెనుమత్స గోపాలకృష్ణంరాజు ...పిటిషనర్-డి.హెచ్.ఆర్
మరియు
గొట్టుముక్కల వీరభద్రరాజు (డైడ్) వగైరా ...రెస్పాండెంట్లు
4. గొట్టుముక్కల మురళి ప్రసాద రాజు, తండ్రి: (లేటు)వీరభద్రరాజు, రెడ్డివారితోట, టి. కొత్తపల్లి, ఐ. పోలవరం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
...4వ రెస్పాండెంటు-ప్రపోజ్ 4వ జె.డి.ఆర్

పైన తెలిపిన డి.హెచ్.ఆర్ జె.డి.ఆర్ గొట్టుముక్కల వీరభద్రరాజుపై డిక్రీ బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసిన పై నంబరు ఇ.పి.లో ఆయన చనిపోయినందున మీ వగైరాలను ఆయనకు వారసులుగాను మరియు 2 నుండి 4 జె.డి.ఆర్ లుగా చేర్పించుమని దాఖలు చేసిన పై నంబరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను, మీరు సదరు అడ్రసులోనే ఉంటూ కూడా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పిపంపుచున్నందున పేపరు పబ్లికేషనుద్వారా నోటీసులు అమలు జరుపుటకు శ్రీకోర్టువారు ఆర్డరు వేసినారు.కావున సదరు పిటిషనులో **ది.10-09-2025** తేదీని పైకోర్టు వారి ఎదుట ఉదయం **10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మనవి చేసుకోనిచో ఇ.పి మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
శ్రీఎన్.వి.కె.శర్మ
అమలాపురం అడ్వకేట్,అమలాపురం
ది.24-08-2025 సెల్.9849142007

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM
IP NO 22 of 2022

Between:-
Yarramsett Satya Subrahmanayam, S/o. Satyanarayana, ISV Residency, Flat No 102, Vaddigudem, Amalapuram ...Petitioner
Vs
Respondents 5,18,21to25
1. Varahi Traders, Prop: Kotipalli Padma Manikanta @ Nani S/o. Krishna Rao, D No 3-211, Sivalayam St., Sivadevuni Chikkala, Palakol Mandal, W G Dist
2. T Krishna Sunil, S/o. Suryanarayana Murthy, F-9, Jangareddigudem WG Dt
3. Meesala Rajasekhar @ Chandra Sekhar, S/o. Appalanaidu, D No 10-51-6/3/10, Uma Maheswari Gardens, Flat No GF-F, Kailasametta, Waltair, uplands, Visakhapatnam
4. Bonagiri Rajarao, S/o. Kondaiah, Komarigiripatnam, Allavaram Mandal
5. Sandhya Marines, rep by authorized person, Gunadala, Vijayawada
6. Saripella Manikantha Varma, S/o. Ramachandra Raju, Near Elementary School, K Jagannadhapuram, Ainavilli Mandal
7. Mekala Balaji, S/o. Mohan, Daba Gardens, Amalapuram
...Respondents 5, 18, 21 to 25

The above named petitioner has instituted the above Insolvency petition U/Sec 6, 7, & 10 of Provincial Insolvency Act to adjudicate him as an insolvent and the same stands posted to **10-09-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court **at 10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(by the orders of the Hon'ble court)
M.Adinarayana Rao
Advocate
Amalapuram Amalapuram
Dt.24-08-2025 Cell.9848059496

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
O.S.No.39/2021

Between:-
గొవ్వాల ఉమామహేశ్వరరావు ...వాది
మరియు
గొవ్వాల శ్యామ్ ప్రసాద్ ముఖర్జి వగైరా ...ప్రతివాద్దులు
టు. అవిజ నీరజ W/o.సంపత్ కుమార్ C/o.గొవ్వాల శ్రీ రమేష్ చంద్ర,డో.నెం.1-1-42/1, రావులచెరువు, అమలాపురం, డా॥బిఆర్॥అంబేద్కర్ కోనసీమ జిల్లా.

యిందలి వాది, మీ పైన మరియు యితర ప్రతివాదులపై ఉమ్మడి కుటుంబాస్తుల విభాగము కోరుచూ ఈ దావా దాఖలు చేసినారు. యిందలి దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ దావా **ది.08-09-2025** వ తేదీనాటికి వాయిదా వేసినారు. కావున **ది.08-09-2025** ఉదయం **10.30ని॥లు** లగాయితు శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోవలసిందిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల రీత్య తెలియజేయడమైనది.

N.S.N.Murthy
అమలాపురం వాది తరపున అడ్వకేట్
ది.25-08-2025 అమలాపురం

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
I.A. 300/2023, I.A. 301/2023 & I.A. 302/2023 IN O.S. 287/2020

Between :
ADDURI SEETHADEVI ...Plaintiff
and
KEERTI VENKATESWARA RAO & OTHERS ...Defendants

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన కీర్తి సాయి రాజేష్ అను మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.02-09-2025వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం **గం.10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేవణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
కట్టా వేణు, అడ్వకేట్
కాకినాడ దంటువారి వీధి, కాకినాడ.
ది.25-08-2025 సెల్: 98495 48272

CHANGE OF NAME

Goluguri Nikhileswara Reddy, S/o Goluguri Narayana Reddy and Residing at Bapuji Nagar, 2-6-23-2, Nidadavole, East Godavari Dist, AP. Changing My Name from **Goluguri Nikhileswar Reddy (Old Name)** to **Goluguri Nikhileswara Reddy, S/o Goluguri Narayana Reddy (New Name).** Hence forth iam beeing Called as **Goluguri Nikhileswara Reddy (New Name)** and Mention in My **Passport No.U26981236.**

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
A.S.No.188/2018

Between:
Kancherla Subba Lakshmi and 3 Others ...Appellants
and
Sabbina Veera Rajendra Lakshmi Prasad (Died) and 4 Others ...Respondents
RESPONDENTS:
2) Sabbina Sujatha, W/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Aged 30 years, House wife, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
3) Sabbina Harika Sri Chowdary, D/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 10 years, Student, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
4) Sabbina Prateek Nandan, S/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 9 years, Student, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
5) Sabbina Prajwal Nandan, S/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 1 year, Calling Nil, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
(No's 3 to 5 being minors represented through their mother and natural guardian Sabbina Sujatha no.2)

సదరు పై నెంబరు గ్రంథమున శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది.16-09-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై, మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// By Court Order//
KATTA BAHUDEVATA PRATAP KUMAR, BATHALA NARESH, Advocates
D.No. 9-11-23, Flat No. 4, R.K. Apartments, Nookalamma Temple Street, Gandhi Nagar KAKINADA - 4. Cell: 98480 36321

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
I.A.No.15/2025 in O.S.No.41/2025

Between:-
శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...పిటిషనర్/ప్రతివాది
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు.3వ రెస్పాండెంటు మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలిస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితి, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S. No.849/2020

Between:
Rajamandrapu Ramachandra Rao ...Plaintiff
and
Chintakula Rama Mohana Rao ...Defendant

To: Defendant:
Chintakula Rama Mohana Rao,
S/o. Nageswara Rao, Business, D.No.1-125/1, Venkatapuram, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **09-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
O.S.No.41/2025

Between:-
శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ ...వాది
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు ...ప్రతివాదులు
టు.3వ ప్రతివాది మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలిస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితి, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037